నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి..
www.suryaa.com

EVENING EDITION

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com

4PM
www.suryaa.com
సోమవారం
13 మే 2024
పేజీలు: 02





661 రన్స్ 20 వికెట్స్

## పాయింట్స్ టేబుల్

| టీమ్ | ఆడినవి | గెలిచినవి | ఓడినవి | రన్ రేట్ | పాయింట్స్ |
|---|---|---|---|---|---|
| కోల్‌కతా | 12 | 9 | 3 | 1.42 | 18 |
| రాజస్తాన్ | 11 | 8 | 3 | 0.47 | 16 |
| చెన్నై | 13 | 7 | 6 | 0.52 | 14 |
| హైదరాబాద్ | 12 | 7 | 5 | 0.40 | 14 |
| బెంగళూరు | 12 | 6 | 7 | 0.38 | 12 |
| ఢిల్లీ | 12 | 6 | 6 | -0.31 | 12 |
| లక్నో | 12 | 6 | 6 | -0.76 | 12 |
| గుజరాత్ | 12 | 5 | 7 | -1.06 | 10 |
| ముంబై (Eliminated) | 13 | 4 | 9 | -0.27 | 8 |
| పంజాబ్ (Eliminated) | 12 | 4 | 8 | -0.42 | 8 |

## నేటి మ్యాచ్

గుజరాత్ X కోల్‌కతా

అహ్మదాబాద్, రా.7.30



# కొనసాగుతున్న లోక్‌సభ ఎన్నికల పోలింగ్

దేశ వ్యాప్తంగా లోక్‌సభ ఎన్నికల 4వ విడత పోలింగ్ ప్రారంభమైంది. ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రాల వద్ద ఉదయం నుంచే బారులు తీరారు. నాలుగో విడతలో భాగంగా నేడు నాడు దేశ వ్యాప్తంగా 10 రాష్ట్రాల్లోని 96 లోక్‌సభ నియోజకవర్గాలకు పోలింగ్ జరుగుతుంది. ఆంధ్రప్రదేశ్‌లోని 25 లోక్‌సభ స్థానాలతో పాటు.. 175 అసెంబ్లీ స్థానాలకు, తెలంగాణలోని 17 లోక్‌సభ నియోజకవర్గాలకు ఏకకాలంలో పోలింగ్ జరుగుతుంది. దేశ వ్యాప్తంగా లోక్‌సభ ఎన్నికల పోలింగ్‌కు సర్వం సిద్ధమైంది. నాలుగో విడతలో భాగంగా మే 13న సోమవారం నాడు దేశ వ్యాప్తంగా 10 రాష్ట్రాల్లోని 96 స్థానాల్లో పోలింగ్ జరగనుంది . ఇందులో ఆంధ్రప్రదేశ్‌లోని మొత్తం 25, తెలంగాణలోని 17 లోక్‌సభ నియోజకవర్గాలు, ఏపీలోని 175 అసెంబ్లీ స్థానాలకు ఏకకాలంలో పోలింగ్ జరగనుంది. యూపీలో 13, మహారాష్ట్రలో 11, ఎంపీ, బెంగాల్‌లో 8, బీహార్‌లో 5, ఒడిశా 4, జార్ఖండ్‌లో 4గు, జమ్మూ & కాశ్మీర్‌లో 1స్థానానికి పోలింగ్ జరగనుంది.



























## తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో

# ఓట్ల జాతర.. పోటెత్తిన ఓటర్లు

ఏపీ, తెలంగాణల్లో పోలింగ్ ప్రశాంతంగా కొనసాగుతోంది. కొన్ని ప్రాంతాల్లో చెదురుమొదలు ఘటనలు మినహా మిగిలిన ప్రాంతాల్లో పోలింగ్ సాధారణంగా జరుగుతోంది. కొన్ని చోట్ల ఈవీఎంలు మొరాయించినప్పటికీ మళ్లీ వాటిని తిరిగి సరిచేశారు టెక్నికల్ సిబ్బంది. ఉదయం నుంచే ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు బారులుదీరారు. ఆంధ్రప్రదేశ్‌లో మధ్యాహ్నం ఒంటిగంట వరకు 40.38 శాతం పోలింగ్ ఈసీ తెలిపారు. అలాగే తెలంగాణలో కూడా 11 వరకు 24.31శాతం పోలింగ్ నమోదైనట్లు వెల్లడించారు ఎన్నికల అధికారులు. పలు ప్రాంతాల్లో వాతారణం సహకరించకపోయినప్పటికీ ఓటు వేసేందుకు ఉత్సాహం చూపించారు ఓటర్లు. అలాగే పలు పోలింగ్ కేంద్రాల్లో విద్యుత్‌కు అంతరాయం ఏర్పడింది. దీంతో కొంతసేపు ఆందోళనకు దిగారు ఓటర్లు. ఇలా చిన్న చిన్న సంఘటనలు మినహా మరెక్కడా ఎలాంటి అవాంఛనీయమైన ఘటనలు తలెత్తలేదంటున్నారు అధికారులు. పురుషులకంటే కూడా మహిళా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పెద్ద ఎత్తున తరలి వస్తున్నారు.

**వైసిపి ఏజెంట్‌పై కత్తితో దాడి..**

చిత్తూరు జిల్లా గుడిపాల మండలం మండి కృష్ణపురంలో ఉద్రిక్తత చోటుచేసుకుంది. వైసిపి ఏజెంట్ సురేష్‌పై కత్తితో దాడి చేశారు. సురేష్ పరిస్థితి విషమించడంతో చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న వైసీపీ అభ్యర్థి విజయానంద రెడ్డి ఆసుపత్రికి చేరుకుని సురేష్ ని పరామర్శించారు. నిందితులపై హత్యాయత్నం కేసు నమోదు చేసి.. అరెస్ట్ చేసినట్టు ఎన్నికల అధికారి జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు వెల్లడించారు.

**ఓటర్ల మధ్య తోపులాట.. కిందపడిన ఈవీఎం**

బొట్లపాలెం పోలింగ్ కేంద్రంలో ఓటర్ల మధ్య తోపులాట జరిగింది. దీంతో కేంద్రంలోని ఈవీఎం కింద పడిపోయింది.. అయితే.. పోలింగ్ ప్రక్రియకు ఎలాంటి ఇబ్బందీలేదని కలెక్టర్ దినేష్ కుమార్ ప్రకటించారు. ఓటింగ్ పునరుద్ధరణకు చర్యలు తీసుకున్నామని.. బాధ్యులపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఘటన స్థలానికి వెళ్లాలని సాయుధ బలగాలు, రిటర్నింగ్ ఆఫీసరుకు ఆదేశించారు.

**కొడంగల్‌కు సీఎం రేవంత్ రెడ్డి..**

ఓటు వేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి కొడంగల్ కు బయలుదేరారు. హైదరాబాద్ నుంచి రోడ్డు మార్గంలో కొడంగల్ కు బయలుదేరిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. కొడంగల్ లోని జెడ్పీహెచ్ఎస్ బాయ్స్ స్కూల్లో తన ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.

**ఆనందం కలిగిస్తోంది: సజ్జల రామకృష్ణారెడ్డి**

ఉదయాన్నే పెద్ద ఎత్తున ఓటర్లు పోలింగ్ స్టేషన్ల దగ్గర బారులు తీరడం ఆనందం కలిగిస్తోందని వైసీపీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. పోలింగ్ ఏర్పాట్లు బాగున్నాయన్న సజ్జల.. ప్రతీ ఒక్కరు ఓటు వేసి మంచి ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు.

**ప్రజాస్వామ్యం బలపడాలంటే ప్రజలు ఓటు వేయాలి.. హరీష్‌రావు**

సిద్దిపేటలో మాజీమంత్రి హరీష్‌రావు ఓటు హక్కు వినియోగించుకున్నారు. గతంలో కంటే పట్టణాల్లో పోలింగ్ శాతం పెరుగుతోందని.. మేధావులు, విద్యావంతులు పోలింగ్‌లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యం బలపడాలంటే ప్రజలు ఓటు వేయాలని హరీష్ రావు కోరారు.

**దలువాయిపల్లిలో ఉద్రిక్తత.. ఆగిన పోలింగ్..**

అన్నమయ్య జిల్లాలోని రైల్వే కోడూరు నియోజకవర్గం పుల్లంపేట మండలం దలువాయిపల్లిలో ఉద్రిక్తత నెలకొంది.. కొందరు వ్యక్తులు ఈవీఎంలను పగలగొట్టారు. దీంతో పోలింగ్ ఆగిపోయింది.

**ప్రత్యేక పోలింగ్ కేంద్రంలో ఓటు వేసిన కశ్మీరీ పండిట్లు**

సార్వత్రిక ఎన్నికల్లో నాలుగో విడత పోలింగ్ కొనసాగుతోంది. ఇందులో భాగంగా కశ్మీరీ పండిట్ల కోసం జమ్ములోని బర్నాయ్‌లో ప్రత్యేక పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేశారు. కాశ్మీరీ పండిట్లు భారీ సంఖ్యలో తరలివచ్చి ఇక్కడ ఓటు హక్కు వినియోగించుకున్నారు.

**ప్రజాస్వామ్య రక్షణకు పవిత్రమైన ఆయుధం ఓటు: బాలకృష్ణ**

హిందూపురంలో బాలకృష్ణ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ప్రజాస్వామ్య రక్షణకు పవిత్రమైన ఆయుధం ఓటు అని.. ప్రజలందరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని బాలకృష్ణ కోరారు.

**పోలింగ్ బహిష్కరించిన గ్రామస్థులు**

ఖమ్మం జిల్లాలోని ఏన్కూర్ మండలం రాయమాదారం గ్రామ ప్రజలు పోలింగ్ ను బహిష్కరించారు. ఎన్ఎస్పీ కాలువ పై బ్రిడ్జి నిర్మించలేదని.. నిర్మించాలంటూ నిరసన తెలుపుతున్నారు.

**70శాతం అంచనా వేస్తున్నాం.. వికాస్‌రాజ్ కీలక వ్యాఖ్యలు..**

రాష్ట్రంలో 70 శాతం పోలింగ్ నమోదు అవుతుందని అంచనా వేస్తున్నామని అంటున్నారు తెలంగాణ ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల దగ్గర అవాంచనీయ ఘటనలు జరగకుండా కేంద్ర బలగాలను మోహరించామని తెలిపారు.

**ప్రజాస్వామ్యంలో అతిపెద్ద పండగ: కిషన్ రెడ్డి**

ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించాల్సిందిగా కోరుతున్నాను.. ప్రజాస్వామ్యంలో అతిపెద్ద పండగ భారత లోక్ సభ ఎన్నికలు.. సమర్థవంతమైన నాయకుడిని ఎన్నికోవడానికి ఓటు కీలకం.. అవినీతి.. కుటుంబ పాలనకు వ్యతిరేకంగా పోరాడటానికి ఓటు కీలకం... అంటూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

**ధాన్యం కొనుగోలు చేస్తేనే ఓటు వేస్తాం..**

యాదాద్రి జిల్లాలోని కనుముక్కలలో ఉద్రిక్తత చోటుచేకుంది.. తడిసిన ధాన్యంతో రైతులు పోలింగ్ కేంద్రానికి చేరుకున్నారు. పోలింగ్ కేంద్రం దగ్గర ధాన్యం బస్తాలతో ధర్నా నిర్వహించారు. ధాన్యం కొనుగోలు చేస్తేనే ఓటు వేస్తామని నిరసన తెలిపారు.

**ఓటు వినియోగించుకోవడం మన బాధ్యత: మెగాస్టార్ చిరంజీవి**

యువత ఓటును సద్వినియోగం చేసుకోవాలి.. సరైన ప్రభుత్వాలు వస్తేనే ఆశించిన అభివృద్ధి సాధ్యం.. ఓటు వినియోగించుకోవడం మన బాధ్యత.. అంటూ మెగాస్టార్ చిరంజీవి పేర్కొన్నారు. జూబ్లీక్లబ్‌లో చిరంజీవి దంపతులు ఓటు హక్కు వినియోగించుకున్నారు.

**రాజకీయాల్లోకి వచ్చే ఉద్దేశ్యం అస్సలు లేదు: అల్లు అర్జున్**

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తన స్నేహితుడు, వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రవిచంద్ర కిషోర్ రెడ్డికి మద్దతు తెలిపేందుకు ఇటీవల నంద్యాలలో పర్యటించారు. బన్నీ ఇలా చేయడంతో పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ కొంతమంది అసహనం వ్యక్తం చేస్తూ, నెగటివ్ కామెంట్స్ చేసారు. ఈరోజు, హైదరాబాద్లోని జూబ్లీహిల్స్‌లో, మీడియాతో మాట్లాడే ముందు నటుడు తన ఓటు హక్కు వినియోగించుకున్నారు. తన మిత్రుడు ఎన్నికల్లో విజయం సాధించాలని కోరుకునేందుకే తాను నంద్యాల పర్యటన చేశానని మరోసారి స్పష్టం చేశారు. క్రియాశీల రాజకీయాల్లోకి తన ఎంట్రీ గురించి ప్రశ్నించినప్పుడు, బన్నీ చిరునవ్వుతో ప్రతిస్పందించాడు.

సూర్య www.suryaa.com
EVENING EDITION 4PM

# తెలంగాణలో పోలింగ్ టైం.. ఓటు వేసిన సినీ, రాజకీయ ప్రముఖులు






## సీబీఎస్ఈ 12వ తరగతి ఫలితాలు వచ్చేశాయ్..

దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు, తల్లిదండ్రులు ఉత్కంఠగా ఎదురుచూస్తోన్న సెంట్రల్ బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ 12వ తరగతి ఫలితాలు వచ్చేశాయి. విద్యార్థులు తాము సాధించిన స్కోరును cbse.gov.in,https://cbseresults.nic.in/ వెబ్‌సైట్‌ల ద్వారా తెలుసుకోవచ్చు. రోల్ నంబర్, పుట్టిన తేదీ, స్కూల్ నంబర్, అడ్మిట్ కార్డు నంబర్‌లను ఎంటర్ చేయడం ద్వారా ఫలితాలు చెక్ చేసుకోవచ్చు. అలాగే, డిజీలాకర్, ఉమాంగ్ మొబైల్ యాప్‌ల ద్వారా కూడా రిజల్ట్స్ పొందొచ్చు. ఈ ఏడాది 12వ తరగతిలో మొత్తం 87.98శాతం మంది ఉత్తీర్ణత సాధించారు. 91.52శాతం ఉత్తీర్ణతతో అమ్మాయిలు రాణించారు. 85.12శాతం మంది బాలురు ఉత్తీర్ణత సాధించారు. 1.16లక్షల మంది విద్యార్థులకు 90శాతం కంటే ఎక్కువ మార్కులు వచ్చాయి. ఇందులో 24,068 మంది విద్యార్థులు 95శాతానికి పైగా స్కోరు సాధించినట్లు బోర్డు వెల్లడించింది. అత్యధికంగా తిరువనంతపురంలో 99.91శాతం, విజయవాడలో 99.04శాతం, చెన్నైలో 98.47శాతం, బెంగళూరులో 96.95శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఈ ఏడాది 12వ తరగతిలో మొత్తం 87.98 శాతం మంది ఉత్తీర్ణత సాధించారు. 91శాతం ఉత్తీర్ణతతో అమ్మాయిలు రాణించారు. ఫిబ్రవరి 15 నుంచి ఏప్రిల్ 2వ తేదీ వరకు 12వ తరగతి పరీక్షలు జరిగిన సంగతి తెలిసిందే. విద్యార్థుల్లో అనారోగ్యకరమైన పోటీని నివారించేందుకు సీబీఎస్ఈ బోర్డు గత కొన్నేళ్లుగా మెరిట్ జాబితాలను వెల్లడించకూడదని నిర్ణయించిన విషయం తెలిసిందే.

## గురుద్వారలో మోదీ సేవ.. భక్తులకు స్వయంగా వడ్డించిన ప్రధాని




ప్రధానమంత్రి నరేంద్రమోదీ సోమవారం బిహార్‌లో పర్యటిస్తున్నారు. ఈసందర్భంగా రాష్ట్ర రాజధానిలోని తఖత్ శ్రీ హరిమందిర్ జీ పట్నా సాహిబ్‌ను దర్శించుకున్నారు. గురుద్వారలో కొంతసేపు సేవ చేశారు. రోటీలు తయారుచేసి.. గరిట తిప్పారు. అనంతరం భక్తులకు స్వయంగా లంగర్ వడ్డించారు. ఆదివారం బిహార్ చేరుకున్న ప్రధాని నిన్న రాత్రి పట్నాలో భారీ రోడ్ షో నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ రాష్ట్రంలో రోడ్ షో నిర్వహించిన తొలి ప్రధానమంత్రి ఈయనే కావడం విశేషం. నేడు కూడా పలు ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నారు. హాజీపుర్, ముజఫర్‌పుర్, సరణ్ జిల్లాల్లో ఎన్డీయే అభ్యర్థుల తరఫున ప్రచారం చేసి ప్రసంగించనున్నారు. ఇక, వారణాసి నుంచి పోటీ చేస్తున్న ప్రధాని మంగళవారం నామినేషన్ వేయనున్నారు. ఈ నియోజకవర్గానికి చివరివిడతలో భాగంగా జూన్ 1వ తేదీన పోలింగ్ జరగనుంది.

## ఎన్డీఏకు 400 సీట్లు రాబోతున్నాయి: మోదీ



అసెంబ్లీ సహా లోక్‌సభ ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ ప్రజలు రికార్డు స్థాయిలో పోలింగ్‌లో పాల్గొనాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. ముఖ్యంగా మొదటిసారి ఓటు వేసేవారు తప్పకుండా తమ హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఈ ఎన్నికలు ప్రజాస్వామ్య స్ఫూర్తిని మరింత పెంచుతాయని ఆశిస్తున్నానన్నారు. అలాగే నాలుగో దశలో భాగంగా దేశవ్యాప్తంగా పోలింగ్ కొనసాగుతున్న అన్ని ప్రాంతాల్లోనూ ఓటర్లు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. ప్రతిఒక్కరూ తమ కర్తవ్యాన్ని నిర్వర్తించి ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.

## ఏపీలో హింసాత్మక ఘటనలు.. ఈసీ స్పందించాలి



పల్నాడు జిల్లాతో పాటు రాష్ట్రంలో వివిధ చోట్ల చోటు చేసుకుంటున్న హింసాత్మక ఘటనలపై తెదేపా అధినేత చంద్రబాబు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. మాచర్లలో ఇప్పటికీ దాడులు జరగడం పోలీసుల వైఫల్యమేనని మండిపడ్డారు. పోలింగ్‌ను ప్రశాంతంగా నిర్వహించడంలో పోలీసులు విఫలమయ్యారని విమర్శించారు. ఉదయం నుంచి పరిస్థితిపై ఎప్పటికప్పుడు ఫిర్యాదులు చేస్తున్నా పట్టించుకోవడం లేదని, శాంతిభద్రతలను కాపాడలేకపోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల సంఘం వెంటనే పోలింగ్‌ను సమీక్షించి పరిస్థితిని చక్కదిద్దాలని డిమాండ్ చేశారు.